క్లుప్తంగా

నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని వినాయక చౌరస్తా నుంచి ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ డిగ్రీ కళాశాల వరకు విద్యుత్ సరఫరాలో మంగళవారం అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినాయక చౌరస్తా, పాత బస్టాండ్, శృతినగర్, సంతోష్‌నగర్, పెంటాజీనగర్, ఠాగూర్‌రోడ్, గంజ్, ఆర్బీనగర్, సంజీవనగర్, హన్మాన్‌వాడ ఏరియాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

ప్రజా సమస్యలపై పోరాడాలి



మాట్లాడుతున్న జహంగీర్

చౌటుప్పల్ : ప్రజా సమస్యలపై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం జరిగిన ఆ పార్టీ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మండల కార్యదర్శి గంగదేవి సైదులు, నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, రాగీరు కిష్టయ్య, గడ్డం వెంకటేశం, బొజ్జ బాలయ్య, తడక మోహన్, బోయ యాదయ్య, అంతటి అశోక్ పాల్గొన్నారు.

పేదలకు అండగా సీపీఐ

గుండాల : పేదలకు అండగా సీపీఐ నిలబడుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం సీపీఐ మండల 13వ మహాసభను నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, కృష్ణ, జంగమ్మ, రాజయ్య, రామచంద్రయ్య, మోహన్ రెడ్డి, కొమురయ్య, సత్యనారాయణ, అత్తర్‌పాషా పాల్గొన్నారు.

ఓర్వలేకనే ఆరోపణలు

భువనగిరిటౌన్ : ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ అన్నారు. సోమవారం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ప్రమోద్‌కుమార్, వెంకటేశం, నర్సింహా, మజహర్, రఘుబాబు, శ్రీనివాస్, సలావుద్దీన్ ఉన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పట్టణంలోని 1వ వార్డులో సోమవారం తడి, పొడి చెత్తపై మున్సిపల్ కమిషనర్ లింగస్వామి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన వెంట మున్సిపల్, శానిటేషన్, మెప్మా విభాగం అధికారులు ఉన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

భువనగిరి : మండలంలోని తాజ్‌పూర్‌లో గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మాటూరి రాజు సోమవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు నాయకులు సన్మానించారు. అనంతరం బీఆర్‌ఎస్ నాయకుడు ర్యాకల శ్రీనివాస్ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెజ్‌చిస్తీ, కాంగ్రెస్ పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కన్వీనర్ కోల్పుల అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

గోనూరు శ్రీనివాస్‌కు..

భువనగిరి : జూన్ 29న హైదరాబాద్‌లో జరిగిన ఒలంపిక్ డే మాస్టర్స్ ఓపెన్ టోర్నమెంట్-2025లో డిస్కస్ త్రో విభాగంలో జిల్లాకు చెందిన గోనూరు శ్రీనివాస్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సోమవారం జిల్లా యువజన క్రీడల అభివృద్ధి కార్యాలయంలో అధికారి కె ధనుంజనేయులు ఆయను సన్మానించారు. రానున్న రోజుల్లో మరిన్ని పతకాలను సాధించాలని ఆకాంక్షించారు.

లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలి

వలిగొండ : కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపెల్లి సురేందర్ అన్నారు. ఈ నెల 9న నిర్వహించనున్న సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను సీఐటీయూ ఆధ్వర్యంలో సో ్ఙవారం స్థానిక మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాధారపుమల్లేశం, సింగారం వెంకటేష్, చేకూరి నాగేష్, ఉక్కుర్తి స్వామి,మల్గ బీరప్ప, సుదర్శన్, కలిమిరా సుదర్శన్,సుంకర కృష్ణ, మాసంపల్లి తిరుమలేష్, తోటకూరి మహేష్, చల్ల రాజయ్య, దొడ్డి మురళి, సుంకరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం ఎన్నిక బహిష్కరణ

రామన్నపేట : అనర్హులకు ఓటు హక్కు కల్పించారని ఆరోపిస్తూ సోమవారం జరగాల్సిన మండలంలోని సిరిపురం పాలసంఘం ఎన్నికను రైతులు బహిష్కరించారు. ఓటరు జాబితాను సమరించిన తరువాతే ఎన్నికను నిర్వహించాలని సంఘం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికను వా యిదా వేసినట్లు ఎన్నికల కందిమల్ల జోగారెడ్డి ప్రకటించారు.

ఇళ్లకు, పొలాలకు దారి లేదు!

- బహదూర్‌పేట– చిన్నకందుకూర్ లింక్‌రోడ్డుకు అడ్డంగా ఫెన్సింగ్
- తమ భూమి అంటూ చిన్నకందుకూర్ రైతుల వాదన
- బహదూర్‌పేటకు చెందిన 150 కుటుంబాలకు ఇబ్బందులు
- వ్యవసాయ బావులు, ఇళ్ల వద్దకు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన దుస్థితి



కలెక్టరేట్‌లో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న బహదూర్‌పేట గ్రామస్తులు

భువనగిరిటౌన్ : ఆలేరు మండలం బహదూర్‌పేట రైతులు, గిరిజనులు పొలాలు, ఇళ్ల వద్దకు వెళ్లడానికి బాట లేక ఇబ్బందులు పడుతున్నారు. దశాబ్దాలుగా ఉన్న లింకురోడ్డు నుంచి వెళ్లకుండా చిన్నకందుకూరుకు చెందిన పలువురు రైతులు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు రైతులు, ఎస్టీ కుటుంబాలు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణికి వచ్చి వినతిపత్రం అందజేశారు. బహదూర్‌పేట ఏర్పడినప్పటి నుంచి పొలాల పక్క నుంచి చిన్నకందుకూరుకు లింకురోడ్డు ఉంది. గ్రామ రెవెన్యూ మ్యాప్ నక్ష ప్రకారం వందల ఏళ్ల నుంచి రోడ్డు ఉంది. కాగా లింకు రోడ్డు విషయంలో కొంత కాలంగా ఇరుగ్రామాల మధ్య వివాదం కొనసాగుతోంది. చిన్నకందుకూరుకు చెందిన కొందరు రైతులు రోడ్డును కబ్జా చేశారని బహదూర్‌పేట గ్రామస్తులు గతంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆలేరు తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్‌ఐ, సర్వేయర్ మార్చి 18వ తేదీన గ్రామస్తుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. లింకు రోడ్డు నక్ష ప్రకారం జనం రాకపోకలు సాగించే రోడ్డేనని తెల్చి తహసీల్దార్‌కు నివేదిక అందజేశారు. పోలీసుల సాయంతో ఆక్రమణకు గురైన బాటను పునరుద్ధరించారు. కాగా సోమవారం బర్మ మల్లయ్య అనే వ్యక్తి లింకు రోడ్డుకు అడ్డంగా బండరాలు పెట్టడంతో పాటు కడీలు నాటి ఫెన్సింగ్ ఏర్పాటు చేశాడని బహదూర్‌పేట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతులు, గిరిజన కుటుంబాలు లింకు రోడ్డుగుండా రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడింది. గత్యంతరం లేక చుట్టూ తిరిగి వెళ్తున్నారు. సోమవారం ప్రజావాణికి వచ్చిన బాధితులు.. బాట పునరుద్ధరించాలని, లేదా తమకు హెలికాప్టర్ కొనుగోలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో పలుమార్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, రోడ్డు ఆక్రమించిన వారికే మద్దతు పలికారని వారు ఆరోపించారు. ఈ విషయమై ఆలేరు సీఐపై రాచకొండ సీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

150 కుటుంబాలకు ఇబ్బంది ఉంది



ఆలేరు మున్సిపాలిటీలో విలీనమైన బహదూర్‌పేటలో సుమారు 346 కుటుంబాలు ఉన్నాయి. అందులో 150 కుటుంబాలు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లేందుకు బాట లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వీరితో పాటు బావుల వద్ద ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న ఎరుకల కుటుంబాల వారు అవస్థలు పడుతున్నారు. నక్ష ప్రకారం రెండు గ్రామాల మధ్య మా ముత్తాతల కాలం నుంచి లింకు బాట ఉంది. ఇప్పుడు కొందరు వ్యక్తులు బాట తమ భూముల్లో ఉందని పోనివ్వకుండా బంద్ చేశారు. అధికారులు దయచేసి మా కష్టాలు తీర్చాలి.

– రాయపురం కిష్టయ్య, బహదూర్‌పేట

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం సురక్షితం : కలెక్టర్



గర్భిణి సురేఖకు పండ్లు అందజేస్తున్న కలెక్టర్ హనుమంతరావు

ఆలేరురూరల్ : ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం సురక్షితం కలెక్టర్ హనుమంతరావు అన్నారు. అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గర్భిణులు జమిదారి సురేఖ ఇంటికి వెళ్లి అమ్మకు భరోసా కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమయానికి ఆహారం తీసుకోవాలని మానసిక ఒత్తిడులు లేకుండా ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం డబ్బులు జమ

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాలో ప్రతి సోమవారం డబ్బులు జమ చేస్తుందని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. సోమవారం మండలంలోని కోతులాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యత గల ఇసుక లబ్ధిదారులకు సరఫరా చేసే విధంగా చర్య తీసుకోవాలని ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిలను ఆదేశించారు. ఆయన వెంట పలువురు రెవెన్యూ అధికారులు ఉన్నారు.

ముట్టడిని జయప్రదం చేయాలి

మోత్కూర్ : అమెరికా రాయబార కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగుళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ముట్టడికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగుళ్ల శేఖర్ రెడ్డి అన్నపు వెంకట్, ప్రశాంత్, మల్లేష్, లక్ష్మీ నర్సయ్య, యాదగిరి, బత్తిని శ్రీనివాస్, సారగండ్ల వెంకన్న పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: అమెరికా రాయబార కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ పిలుపునిచ్చారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో చలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కంబాల వెంకటేష్, పేరబోయిన పేంటయ్య, బంగారు, అనంతుల నర్సింహ, కంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన దేవాలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్ : ప్రభుత్వం ప్రాచీన దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని మహాదేవ్‌పురంలో గల అక్కన్న మాదన్న వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధిపై సోమవారం ఆలయం వద్ద నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఆలయ ప్రాంగణంలోని నిర్మాణ పనులు, చేపట్టాల్సిన పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టూరిజం జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎండోమెంట్ కన్సల్టెంట్ శ్రీనివాస్ గుప్తా, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు, చైర్మన్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలి



మోత్కూరు : గ్రామ సభలో పాల్గొన్న అధికారులు, ప్రజలు

మోత్కూర్ : అంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఏసీపీ మధుసూ దన్ రెడ్డిలు అన్నారు. మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని ఆరెగూడెం, ఇందిరానగర్ కాలనీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అధికారులు కాలనీ ప్రజలతో కలసి సహపంక్తి భోజనం చేశారు కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు దాసరి తిరమలేష్ తహసీల్దార్ జ్యోతి, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్యాంసుందర్, ఎంపీడీఓ బాలాజీ, వెంకటేశ్వర్లు, ప్రొబెషనరీ ఎస్‌ఐ నోయల్ రాజు, ఆర్‌ఐ సుమన్ వార్డెన్ రాజాలు, అంగన్ వాడీ సూపర్‌వైజర్ జ్యోతి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లిలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో పలువురు అధికారులు పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి. లావణ్య, ఆర్‌ఐ వెంకటేశ్వర్లు, ప్రసన్న పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని చిర్రగూడూరులో గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, ఎస్‌ఐ వెంకట్ రెడ్డి, ఆర్‌ఐ ఉంపేదర్‌రెడ్డి, కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సమాన హక్కులు

వలిగొండ : ప్రజలందరికీ భారత రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లోతుకుంటలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, ప్రొబేషనరీ ఎస్సై శ్రీను, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకం అందజేత

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సోమవారం గ్రామానికి చెందిన దాతలు మాజీ ఎంపీపీ అరుణ బుచ్చిరెడ్డి, గొల్లెన ఐలయ్యలు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎర్రోళ్ల హరిప్రియ రూ. 20వేలు, ద్వితీయ స్థానం సాధించిన ఎర్రోళ్ల స్ఫూర్తికి రూ. 10వేలు, తృతీయ స్థానంలో నిలిచిన గంజి భాను తేజకు రూ. 5వేల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవీందర్, శ్రీనివాస్‌చారి, ఏలేందర్‌రెడ్డి, కనకయ్య, మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలులో విఫలం



వలిగొండ : దీక్షలో పాల్గొన్న ఉద్యమకారులు

వలిగొండ : ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న అన్నారు. ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం శాంతియుత దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లోం సత్తిరెడ్డి, మారగోని శ్రీనివాస్, శీలం స్వామి, మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట్ పాపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్, బందారపు లింగస్వామి, సీపీఐ కార్యదర్శి చలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, బొడిగె సుదర్శన్, అయిటిపాముల ప్రభాకర్, పబ్బు స్వామి గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు దుబ్బ దానయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల యాదగిరి, మండల అధ్యక్షుడు కూచిమల్ల నగేష్, రాపోలు పవన్ కుమార్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రామన్నపేట: ఉద్యమకారుల కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్‌కే చాంద్ అన్నారు. సోమవారం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత నిరసన దీక్షలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంగాపురం యాదయ్య, రెబ్బస్ రాములు, నోముల శంకర్, ఎండీ ఇమామ్, ఎండీ యాకుబ్, శ్రీను, మేడి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ధర్నా



భువనగిరి : ప్రిన్స్‌చౌరస్తా వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేసిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రిన్స్‌చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కన్వీనర్ కోల్పుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మల్లయ్య, మాజీమున్సిపల్ చైర్మన్‌పెంట నర్సింహ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వద్ద కొంతమంది డబ్బుల వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు కోళ్ల భిక్షపతి, మాజీ మున్సిపల్ జనగాం కవితనర్సింహ చారి, పట్నం కపిల్, మేడి కోటేష్, నల్లమాస వెంకటేశ్వర్లు, రాళ్లబండి కృష్ణాచారి. ఉడుత భాస్కర్, సతీష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం(టీపీపీఎస్) మహిళా విభాగం, పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో సికింద్రబాద్ యశోదా ఆస్పత్రి సహకారంతో ఉ చిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్ , పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, టీపీపీఎస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటక రూప, జగన్నాథం, మాచర్ల రాంచంద్రం, గుర్రం శ్రవన్, శారదా, ప్రభాకర్, శశికళ, స్వప్నరాజ్, నోముల రేఖ, స్వరూప, ఆడెపు శాంతి, అరుణశ్రీ, అరుణ, శోభ తదితరులు పాల్గొన్నారు.

‘మత్తు’కు బానిస కావొద్దు

రామన్నపేట : మత్తు పదార్థాలకు యువత బానిస కావొద్దని ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం అన్నారు. మండల లీగల్‌సెల్ సర్వీసెస్, బార్ అసోసియేష న్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై సోమవారం రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఎ మజీద్, ఎస్‌ఐలు మల్లయ్య, శివకృష్ణ, వెంకట్‌రెడ్డి, డి.సత్తయ్య, గణేష్, కె.శ్రీశైలం, బాబు,, రాచమల్ల శ్రీను, వెంకన్నగౌడ్, కృష్ణకౌండిన్య, నీలిమ, సునీత, ఎం.అనిత, రత్నమావిల్య, బ్రహ్మం పాల్గొన్నారు.

ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తే సమాజంలో గుర్తింపు



మున్సిపల్ కమిషనర్ దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

చౌటుప్పల్ : ఉద్యోగులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి పదవీ విరమణ సన్మాణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ దంపతులను ఆయన సన్మానించి మాట్లాడారు. మున్సిపాలిటీ నీటి సమస్య తలెత్తకుండా కమిషనర్ ముందస్తు చర్యలు చేపటారని కొనియాడారు. విధి నిర్వహణలో అతని చిత్తశుద్ధి అభినందనీయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు. ఇళ్ల నిర్మాణానికి ప్రతి సోమవారం డబ్బులు విడుదల అవుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జిల్లాను అగ్రగామి నిలపడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. అధికారులు ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి వేగంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకటరాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

గుండాల : సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరమని మండల ప్రత్యేకాధికారి బి.పద్మావతి అన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దేవేందర్‌రావు, ఎంపీఓ సలీం, ఏపీఓ ఇమ్మాన్యుయల్, డాక్టర్ హైమావతి పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలి

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్, జాతీయ ప్రధానకార్యదర్శి పల్లెర్ల సుధాకర్ అన్నారు. సోమవారం మండలంలోని జూలూరు గ్రామంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సందెన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అనిల్‌కుమార్, దుబ్బ రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు ఇటుకల దేవేందర్, జహంగీర్, యాకరి నర్సింగ్‌రావు, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో బడిబాట

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఒగ్గు మల్లేష్, కర్రె చంద్రశేఖర్, మోటె శేఖర్, ఎండీ ఇమామ్, చింటూ, శ్రీకాంత్, మధు, అనిల్, రాజు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

మోత్కూర్: మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం వయోవృద్ధులపై వేధింపులు – సంరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభా జస్టిస్, లెక్చరర్స్ విజయలక్ష్మి, మంజుల, లావణ్య, అవిశెట్టి అవిలిమల్లు, సు రోజు భాస్కరాచారి, యామగాన్ని బుగ్గయ్య పాల్గొన్నారు.

పశువైద్యశాల ఎదుట ధర్నా

గుండాల : గుండాల పశు వైద్యశాలకు శాశ్వత డాక్టర్‌ను నియమించాలని డిమాండ్ చేస్తూ జీఎంపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు, మల్లయ్య, బొంగు రాములు, రామలింగయ్య, సోమనర్సయ్య, భిక్షపతి, సాయిలు పాల్గొన్నారు..

చేనేత రుణమాఫీని అమలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : చేనేత రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఆవరణలో పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు కొంక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షకు తెలంగాణ చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేశ్, మాజీ కౌన్సిలర్ గుండు మధు, కార్మిక సంఘం ప్రధానకార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, బీఆర్‌ఎస్ నాయకులు చింతకింది కిరణ్, సీత శ్రవణ్, సిద్దుల ప్రభాకర్, పగిడిమర్రి రాజు, గుండు ప్రవీణ్ సంఘీభావం తెలిపారు.

కూచిపూడి నృత్య తరగతులు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో కూచిపూడి రిథమ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కూచిపూడి నృత్య తరగతులను సోమవారం ట్రైనీ ఎస్‌ఐ జగన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ శ్రీనివాస్, ఉపాధ్యాయులు కె. దామోదర్ రెడ్డి, కుంటోళ్ల మహేశ్, చెడుదూపు వేణు, పున్న గణేశ్, పోలీస్‌సిబ్బంది శ్రీనివాస్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు బహూకరణ

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాలకు పీఎస్‌సీ ఫౌండేషన్ చైర్మన్ పచ్చల జగన్‌మోహన్ సోమవారం కుర్చీలు , మ్యాగ్నెటిక్, ఆల్ఫాబెటికల్ బోర్డు, ఫ్యాన్స్ బహూకరించారు. కార్యక్రమంలో సయ్యద్ ముల్తానీషా, చాగంటి సురేష్, మాటూరి శివ, అక్షయ్, చిన్ను, సాయి, శివ పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ, టై, బెల్టులు పంపిణీ

రాజాపేట : మండలంలోని సింగారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి సోమవారం షూ, టై, బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, సీహెచ్ సుప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని మెహర్‌నగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పులిచింతల శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఎస్‌జీటీల జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ పి. ప్రభాకర్ , హెచ్‌ఎం సుచిత్ర, రెగెట్టి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్



పార్టీ కండువా కప్పుతున్న మహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం): మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కూరెల్లకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ నార్కట్‌పల్లి మల్లమ్మ, కాంగ్రెస్ నాయకుడు నార్కట్‌పెల్లి స్వామి బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కొప్పుల హరదీప్ రెడ్డి , యాస ఇంద్రారెడ్డి, ఉప్పలయ్య యాదవ్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామ పాల సంఘం చైర్మన్ బొమ్మగాని రామస్వామి సోమవారం డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సందిల భాస్కర్ గౌడ్, బోగ హరినాథ్, సోమలింగం పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని పెద్దకందుకూరు మదర్ డెయిరీ చైర్మన్‌గా ఎన్నికైన గుల్లపల్లి రాజ్‌కుమార్, డైరెక్టర్ అజ్మీర శ్రీనులను సోమవారం డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, గడ్డమీది రవీందర్ గౌడ్, సీస రమేష్ గౌడ్ ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

మోత్కూర్: ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు ఉన్నాయ ఉద్యానవన జిల్లా అధికారిని సుభాషిని అన్నారు. సోమవారం మండలంలోని పాడిచేడు గ్రామానికి చెందిన రైతు వంగాల రామ్మోహన్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఆయిల్‌పామ్ జిల్లా మేనేజర్ ఖాజా మొయినుద్దీన్ , ఉద్యానవన శాఖ డివిజన్ బాధ్యులు కవిత, ఏఓ కీర్తి, ఆయిల్ మమత, ఏ ఈ ఓ లు గోపీనాథ్, అశోక్, సింహ ప్రసాద్, మాజీ ఎంపీపీ వంగాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానవన శాఖ మండల అధికారి కె స్రవంతి అన్నారు. మండలంలోని చాడ గ్రామానికి చెందిన జెక్క నర్సిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సోమవారం మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ వెంకటేష్, ఫీల్డ్ ఆఫీసర్ కమలాకర్, రైతులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆలేరు : మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఆర్‌ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ మేనేజర్ జగన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, నరేష్, విశాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంతోష్ నాయక్



తుర్కపల్లి : లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని సంగ్యాతండాకు చెందిన భూక్య సంతోష్ నాయక్ నియమితులయ్యారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం పోరాడతనన్నారు. నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

రోటరీ క్లబ్ భువనగిరి అధ్యక్షుడిగా ఆగేశ్వర్‌రావు



భువనగిరి: రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షుడిగా పట్టణాని కి చెందిన పలుగు ల ఆగేశ్వర్‌రావును నియామిస్తూ సోమవారం క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యదర్శిగా తవిటి వెంకటనారాయణ, కోశాధికారిగా దేవేంద్రాచారిని నియామకమయ్యారు.

ఇళ్ల నిర్మాణాలకు సహకరించాలి

భూదాన్‌పోచంపల్లి : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కంకర, డస్ట్, ఇటుక, స్టీల్ మెటీరియల్స్ యజమానులు సహకరించాలని తహసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి, ఎంఆర్‌ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, ఎంపీఓ మాజిద్, మున్సిపల్‌మేనేజర్ నిర్మల, హౌసింగ్ ఏఈ మేఘన పాల్గొన్నారు.